క్లుప్తంగా

నియామకం



డోర్నకల్ : సేవాలాల్ సేన మండల అధ్యక్షుడిగా చాప్లా తండాకు చెందిన భూక్యా బాలు నాయక్‌ను నియమించారు. ఈ మేరకు సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్ననాయక్ బాలు నాయక్‌కు నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో తేజావత్ లక్ష్మా నాయక్, చాప్లా తండా సర్పంచ్ బానోత్ పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



కురవి : ప్రజల మన్ననలు పొందేలా ఉద్యోగులు సేవలందించాలని ట్రాన్స్‌కో ఏఈ శారద అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ట్రాన్స్‌కో కార్యాలయంలో లైన్ ఇన్‌స్పెక్టర్ జంపీరావు ఉద్యోగంలో చేరి 30 ఏళ్లు అయిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ రఫీయోద్దీన్, లైన్ ఇన్‌స్పెక్టర్ ఈర్యా, లైన్‌మన్ వెంకటేష్, ఏఎల్ఎం సిద్దిఖ్, సిబ్బంది పాల్గొన్నారు.

చేపపిల్లల పంపిణీ



డోర్నకల్ : డోర్నకల్‌తో పాటు మండలంలోని పలు గ్రామాలకు శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లలను పంపిణీ చేశారు. డోర్నకల్ పరిధిలోని బంధం చెరువు, ఊర చెరువు, మున్నేరు ఆనకట్టలో 1.92 లక్షల చేపపిల్లలను వదిలారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఆయా కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు దూరంగా ఉన్నారు.

ఆయుర్వేద వైద్యశిబిరం



కురవి : మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో శుక్రవారం ఆయుర్వేద వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు వసుంధరా దేవి మాట్లాడుతూ.. వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆయుర్వేద వైద్యంతో రోగాలను నయం చేసుకునే అవకాశాలున్నాయని తెలిపారు. ఆయుర్వేద వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం నసీమా, సిబ్బంది అన్సారీ పాల్గొన్నారు.

దాడిని ఖండించాలి



నెల్లికుదురు : పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడిని ఖండించాలని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా తొర్రూరు కార్యదర్శి ముంజపల్లి వీరన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పార్టీ మండల సంయుక్త కార్యదర్శి ఇరుగు అనిల్, బానోత్ వీరయ్య, గోవింద్, రంగయ్య, మురళీ పాల్గొన్నారు.

'పాలస్తీనాపై దాడులు సరికాదు'

తొర్రూరు : పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులకు తెగబడటం సరికాదని ప్రజాపంథా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం ఎదుట నిరసన తెలిపారు. రవి మాట్లాడుతూ అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారిన ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులకు తెగబడుతోందని, అమాయకుల ప్రాణాలు తీయడం దారుణమన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, నాయకులు శ్రీరాం పుల్లయ్య, బానోతు బాలు, మధు, కట్టయ్య, సారయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు 'ఒకేషనల్' శిక్షణ

డోర్నకల్ : స్థానిక మోడల్ స్కూల్‌లో 9వ తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులకు దసరా సెలవులలో ఒకేషనల్ శిక్షణనిస్తున్నారు. మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రేడ్‌లలో శిక్షణ ఇస్తున్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ శిక్షణను మహబూబాబాద్‌లో, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ శిక్షణను స్థానిక కంప్యూటర్ శిక్షణా కేంద్రాలు, మీసేవా కేంద్రాలలో అందిస్తున్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు



పూజలో పాల్గొన్న హుస్సేన్ నాయక్ తదితరులు



మహబూబాబాద్ రూరల్: మహేశ్వరి భవన్‌లో సరస్వతి పూజలో పాల్గొన్న భక్తులు, చిన్నారులు



సరస్వతీదేవిగా.. వాసవీమాత



కేసముద్రంలో..



బయ్యారంలో.. అన్నదానం

మహబూబాబాద్ రూరల్ : దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మానుకోట జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో అమ్మవారు శుక్రవారం సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో కుమారీపూజలు ఏర్పాటు చేసి 9 మంది చిన్నారులను నవదుర్గలుగా భావించి వారికి పూజలు చేసి సన్మానించారు. మహేశ్వరీ భవన్‌లో దుర్గాదేవి అమ్మవారి సన్నిధిలో సరస్వతీ పూజలు నిర్వహించి చిన్నారులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. లెనిన్‌నగర్ కాలనీలో అన్నదానం ఏర్పాటు చేశారు. సీతారామచంద్ర స్వామివారి దేవాలయంలో బాబారాందేవ్ యువమంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవికి బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు, మండల అధ్యక్షుడు పసుపులేటి నవీన్, ఇతర నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.

కొనసాగుతున్న పూజలు

డోర్నకల్ : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాత సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. మంటపాల్లో సరస్వతీపూజతో పాటు చిన్నారులకు అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు.

అన్నదానం

బయ్యారం : బయ్యారంలోని గాంధీసెంటర్‌లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద శుక్రవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సరస్వతీదేవిగా దుర్గాదేవి

గార్ల : గార్ల శివాలయంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి శుక్రవారం సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ

కేసముద్రం : మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ వాసవీ మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి శుక్రవారం సరస్వతీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. విద్యార్థులు సామూహిక సరస్వతి పూజ నిర్వహించారు



గార్ల: శివాలయంలో సరస్వతీదేవిగా..



మహబూబాబాద్ రూరల్: లెనిన్‌నగర్ కాలనీలో..



డోర్నకల్: ముత్యాలమ్మతల్లి ఆలయంలో..

మేనిఫెస్టోను ప్రచారం చేయాలి



మాట్లాడుతున్న చైర్మన్ వాంకుడోత్ వీరన్న

డోర్నకల్ : బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చేయాలని డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న కోరారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ స్థాయి సమావేశంలో వీరన్న మాట్లాడుతూ.. వార్డుల పరిధిలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలలోకి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేసి రెడ్యానాయక్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, కౌన్సిలర్లు సురేందర్‌జైన్, జనార్దన్, శరత్, అశోక్, ఎస్కె గౌస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

కేసముద్రం : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కూతురు తేజస్వీని అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంతోపాటు, కోరుకొండపల్లి, కోమటిపల్లి గ్రామాల్లో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. పేదల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కు ఓట్లేసి, మూడో సారి కేసీఆర్‌ను సీఎం చేయాలని, శంకర్‌నాయక్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే 'ఆరు గ్యారంటీలు'

కురవి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇస్తున్న ఆరు గ్యారంటీ పథకాల అమలును గ్యారంటీగా చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీరోలు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు తేజావత్ జైల్‌సింగ్ నాయక్ అన్నారు. శుక్రవారం సీరోలు మండల కేంద్రంలో ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ధరావత్ భద్రునాయక్ పాల్గొన్నారు.



సీరోలులో ప్రచారం చేస్తున్న నాయకులు

క్రైం కార్నర్

వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి



శ్రీను మృతదేహం

కేసముద్రం : ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కందుకూరి శ్రీను (38) తన గేదేలను మేతకు ఊరిబయటకు తీసుకెళ్లాడు. ఈక్రమంలో వ్యవసాయబావి వద్దకు వెళ్లగా, అతడికి ఫిట్స్ రావడంతో ప్రమాదవశాత్తు బావిలో జారి పడటంతో నీటమునిగి మృతిచెందాడు. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మానుకోట జిల్లా ఆస్పత్రికి తరలించారు.

పత్తి దగ్ధం

నిప్పంటుకుని పత్తి దగ్ధమైన సంఘటన మండలంలోని అమీనాపురంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన ఆరుద్రపు కుమార్ పత్తిని డాబాపై ఆరబోశాడు. సాయంత్రం పత్తిని ఎత్తడానికి డాబా పై ఎక్కగా, పత్తికి నిప్పంటుకుని పొగలు వస్తుండటాన్ని గమనించి నీళ్లు చల్లి మంటలను ఆర్పాడు. అప్పటికే క్వింటా పత్తి దగ్ధమైనట్లు తెలిపాడు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో పత్తి కాలిపోయినట్లు బాధిత రైతు తెలిపాడు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నర్సింహులపేట : మండలంలోని ఎర్రలచ్చయ్యగూడేనికి చెందిన ఎర్ర నారాయణరెడ్డి చికిత్స పొందుతు శుక్రవారం మృతిచెందారు. ఎస్సై సతీష్ తెలిపిన వివరాలు.. గత నెల 30న నారాయణరెడ్డి వ్యక్తిగత పనిమీద తన బైక్‌పై వెళ్తుండగా, ఎర్రలచ్చయ్యగూడెం-నర్సింహులపేట రహదారి మూలమలుపు వద్ద బండితో సహ పడిపోయాడు. వెంటనే బంధువులు అతన్ని చికిత్స నిమిత్తం హనుమకొండలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతు పరిస్థితి విషమించి శుక్రవారం మృతిచెందారు. మృతుడి భార్య రంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బైండోవర్



దంతాలపల్లి : మండల పరిధిలోని బెల్ట్ షాపు నిర్వాహకులు, గుడుంబా తయారీదారులను శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రావు ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

బతుకమ్మ సంబురాలు



మహబూబాబాద్ రూరల్ : బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఏడో రోజైన శుక్రవారం బతుకమ్మ సంబురాలను జిల్లా వ్యాప్తంగా మహిళలు ఘనంగా నిర్వహించారు.

ఆర్టీసీ డిపో ఆవరణలో..



నెహ్రూసెంటర్ : మహబూబాబాద్ ఆర్టీసీ డిపో ఆవరణలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ మహిళా ఉద్యోగులు బతుకమ్మలను పేర్చి సంబురాలు చేసుకున్నారు. ఉద్యోగులు రుక్మిణి, సుమ, మినీశ్రీ, స్వరూప, పూలమ్మ, వనజ, వెంకటమ్మ, సావిత్రి, నిర్మల, రాజేశ్వరీ, శ్రీలత, మంజుల, డిపో సూపరింటెండెంట్లు వెంకన్న, శ్యాంప్రసాద్, పట్టాభి లక్ష్మయ్య, గ్యారేజ్ ఇన్‌చార్జ్ జగన్, రవీందర్ పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో..



విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు., మహిళ ఉద్యోగులు ఉత్సాహంగా బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు.

దంతాలపల్లి ఆస్పత్రిలో..



దంతాలపల్లి : మండల కేంద్రంలో పీహెచ్‌సీలో వైద్యాధికారి చైతన్య ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వైద్యాధికారులతో పాటు సిబ్బంది కోలాటాలు ఆడుతూ బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పెద్దముప్పారం పల్లెదవాఖాన, గున్నెపల్లి వైద్యులు వాణి, అనుషా, సిబ్బంది పాల్గొన్నారు.

'ఉద్యమకారులను విస్మరించారు'

డోర్నకల్ : ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన వారిని విస్మరించారని ఉద్యమకారుల సంఘం నాయకుడు అజ్మీరా పర్వానాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం డోర్నకల్‌లో నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఉద్యమకారులను పట్టించుకోవడం లేదన్నారు. ఈ నెల 29న నియోజకవర్గస్థాయి ఉద్యమకారుల అలయ్‌బలయ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంద్రగిరి కృష్ణమూర్తి, మేకల రామారావు, మేకపోతుల వెంకన్న, మామిడి నాగరాజు, డాక్టర్ అజ్గర్, మహేష్, అనిల్, సురేష్, కొమరెల్లి, గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందులో చరిత్రను తిరగరాద్దాం

● ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే హరిప్రియ



సమావేశంలో మాట్లాడుతున్న హరిప్రియ

బయ్యారం : ప్రతిపక్ష పార్టీలే గెలిచిన ఇల్లందులో ఈ సారి అధికార పార్టీ బీఆర్ఎస్‌ను గెలిపించి నియోజకవర్గ చరిత్రను తిరగరాద్దామని ఇల్లెందు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. శుక్రవారం బయ్యారంలో ఎన్నికల కార్యాలయం ప్రారంభించిన అనంతరం ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడారు. తాను అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరి దశాబ్దాలుగా వెనకబాటుకు గురైన ఇల్లందు నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేశానన్నారు. బయ్యారం, గార్ల మండలాలకు సాగునీరందించేందుకు తాను సీఎం కేసీఆర్‌కు చేసిన విజ్ఞప్తి మేరకు రూ.3,220 కోట్ల నిధులతో సీతారామప్రాజెక్టు నీటిని తీసుకొచ్చే పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ నిధులతో బయ్యారం పెద్దచెరువు రిజర్వాయర్‌గా మారుతుందన్నారు. నవంబర్ 1న ఇల్లందులో నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు మండలం నుంచి 10 వేల మందిని తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సభకు ప్రజలను తరలించి విజయవంతం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, వైస్ ఎంపీపీ గణేష్, సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి, సత్యనారాయణ, ఎంపీటీసీలు భద్రయ్య, కుమారి, కవిత, సర్పంచ్‌లు జగన్, మమత, సీతారాములు, మాధవి, ఆత్మ కమిటీ సభ్యులు ఐలయ్య, శ్రీను, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ ఉప్పలయ్య, పార్టీ నాయకులు సత్తిరెడ్డి, మురళి, సురేష్, వెంకట్‌పతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తండాల్లో సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్ననాయక్

కురవి : గిరిజన తండాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆలయ సత్రాల వద్ద సంఘం డోర్నకల్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ సేన తండాల సమస్యలపై ప్రణాళిక ప్రకటిస్తుందని, సమస్యలు పరిష్కరించే వారికి ఎన్నికల్లో మద్దతు ఉంటుందన్నారు. త్వరలోనే భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. తండాల్లో సమస్యలపై కమిటీలను వేస్తామన్నారు. కార్యక్రమంలో ధరావత్ మోతిలాల్ నాయక్, లకావత్ పద్మాబాయి, బానోత్ హన్మ, రాంబాబు నాయక్, జర్పుల బాలు, బుజ్జిబాయి, తేజావత్ లక్ష్మణ్, బానోత్ అఖిల్, గుగులోత్ రమేశ్, బాదావత్ లక్ష్మణ్, భూక్యా నరేష్, సుధాకర్, పాండు నాయక్, కృష్ణ, వినోద్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

● డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్యా నాయక్

దంతాలపల్లి : బీఆర్ఎస్ గెలుపునకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామానుజపూరం, గున్నెపల్లి, ఆగపేట గ్రామాల్లో ముఖ్య కార్యాకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రూ.400లకు గ్యాస్ ఇస్తామని, తెల్ల రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం, రూ.3,000 వేల సాయం అందిస్తామన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.ఈ కార్యాక్రమంలో ధర్మారపు వేణు, వెంకటేశ్వరరెడ్డి, మల్లారెడ్డి, రాము, పెండ్యాల నరేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం..

మరిపెడ రూరల్ : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆకుల శ్రీను కుటుంబానికి అండగా ఉంటామని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని తాళ్లఊకల్ గ్రామానికి చెందిన ఆకుల శ్రీను రోడ్డు ప్రమాదంలో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మచ్చ మురళి, బొలగాని శ్రీను, స్థానిక సర్పంచ్ బొలగాని మన్మథ, మాజీ సర్పంచ్ తప్పెట్ల శ్రీను, రెడ్డి తదితరులు ఉన్నారు.

'బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలి'

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత బజార్‌లో ఇంటింటికి హుస్సేన్‌నాయక్ ప్రజాఆశీర్వాద యాత్ర శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమ కోంస ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న ఎన్నికల్లో మానుకోట పట్టణ ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. మానుకోట మున్సిపాలిటీలోని సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజలు ఆశీర్వదించి బీజేపీని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, అసెంబ్లీ కౌన్సిల్ సభ్యులు శశివర్ధన్‌రెడ్డి,లక్ష్మణ్‌రావు, జిల్లా కోశాధికారి శ్యాంసుందర్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ ఎర్రంరెడ్డి సిద్ధార్థరెడ్డి, పట్టణ ప్రధానకార్యదర్శి పల్లె సందీప్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్, జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి, ప్రేమ్ రాయుడు, పాల్వాయి రేవంత్‌రెడ్డి, రాంబాబు నాయక్, సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



తొర్రూరు రూరల్: గుడుంబా స్థావరాలపై దాడులు చేస్తున్న పోలీసులు



మరిపెడ రూరల్ : దంటకుంటతండాలో..



గార్ల: మర్రిగూడెంలో..

తొర్రూరు రూరల్ : మండలంలోని తులస్య తండా, ఎస్‌వీఎస్ తండాల్లో గుడుంబా స్థావరాలపై సివిల్ పోలీసులు శుక్రవారం దాడులు చేశారు. 2000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐ సత్యనారాయణ, ఎస్సైలు జగదీష్, రాంజీనాయక్, అరుణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

గార్ల : మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన నాటుసారా విక్రేత గుగులోత్ భద్రుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. శుక్రవారం భద్రు ఇంటిపై దాడిచేసి బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని పోలీసులు పేర్కొన్నారు.

గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు

మరిపెడ రూరల్ : గుడుంబా తయారు చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని మరిపెడ సీఐ లావుడ్య రాజు హెచ్చరించారు. మండలంలోని దంటకుంటతండా గ్రామ పంచాయతీ పరిధిలోని గుడుంబా స్థావరాలపై మరిపెడ పోలీసులు, తొర్రూర్ ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 1,200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. నల్ల బెల్లం, పటిక, నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.మరిపెడ ఎస్సై దూలం పవన్, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : మండల కేంద్రంలోని గిర్నితండా, ఎన్టీఆర్‌నగర్‌లో గుడుంబా స్థావరాలపై శుక్రవారం దాడులు నిర్వహించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఈమేరకు 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, విజయ, వీరమ్మ అనే ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

20 లీటర్ల గుడుంబా స్వాధీనం

దంతాలపల్లి : మండలంలోని తూర్పుతండా పంచాయతీలో శుక్రవారం పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, బెల్లం పానకాన్ని ధ్వసం చేశారు.గుడుంబా తయారు చేస్తున్న బానోత్ సీతపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు.